TIMES OF VARTHA (05-04-24)f_times of varha main (13-2).qxd 4/5/2024 4:59 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 04 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 270 | పేజీలు 06 | వెల : 6/-


# నేతన్నలపై ఎందుకీ కక్ష?



- ముఖ్యమంత్రికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ
- కార్మికుల ఆత్మహత్యలను పట్టించుకోరా?
- వెంటనే బతుకమ్మ చీరలకు ఆర్డర్లు ఇవ్వండి
- పాత బిల్లులు చెల్లించండి
- సంక్షోభం తీవ్ర రూపం దాల్చక ముందే శాశ్వత పరిష్కారం చూపండి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత పదేళ్లుగా కళకళలాడిన చేనేత రంగం కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 4 నెలల్లోనే తిరిగి సంక్షోభంలో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు విమర్శించారు. ప్రభుత్వ కక్షపూరిత వైఖరితో నేత కార్మికులు ఉపాధి కోల్పోయార న్నారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు.

## కార్మికుల పొట్టకొట్టొద్దు..!


'ఉపాధి కోల్పోయిన నేత కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్నారు. రైతాంగ సంక్షోభం తరహాలో నేత కార్మికుల సంక్షోభం తీవ్ర రూపం దాల్చక ముందే శాశ్వత పరిష్కారం చూపండి. గత ప్రభుత్వంపై కోపంతో నేత కార్మికుల పొట్ట కొట్టకుండా గత ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలు కొనసాగిస్తూనే అదనపు సాయం అందేలా చూడండి. ప్రభుత్వ కక్షపూరిత వైఖరితో కార్మికులు నేత పనికి దూరం కావడంతోపాటు పవర్ లూమ్స్‌కు ఆర్డర్లు లేక మూతపడ్డాయి. ఉపాధి కల్పించాలనే డిమాండ్‌తో కార్మికులు రోజూ దీక్షలు, ధర్నాలతో నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వంలో చలనం కనిపించడం లేదు. నేత కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తడుక శ్రీనివాస్ అనే నేత కార్మికుడు ఉరేసుకొని చనిపోవడాన్ని ప్రభుత్వ హత్యగానే కార్మికులు భావిస్తున్నారు'అని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.

## మా పాలనలో రూ. కోట్ల విలువైన ఆర్డర్లిచ్చాం..

'సమైక్య రాష్ట్రంలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్న నేత కార్మికులను ఆదుకునేందుకు కేసీఆర్ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంది. నేతన్నల వేతనాలు రెట్టింపు చేసి గౌరవప్రదమైన జీవితం గడిపేలా చూడటంతోపాటు చేనేత మిత్ర, నేతన్నకు చేయూత వంటి పథ కాలను ప్రారంభించాం. రాజీవ్ విద్యామిషన్, సర్వశిక్ష అభియాన్ కార్య క్రమాల ఆర్డర్ల తో నేత కార్మికులకు చేతి నుంచి పని కల్పించాం. బతుకమ్మ చీరల పథకం ద్వారా కార్మికులకు చేతి నిండా పని దొరకడంతోపాటు కార్మికులకు ఉపాధి పెరి గింది. బీఆర్ఎస్ హయాం లో రూ. కోట్ల విలువైన ఆర్డర్లు ఇచ్చాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కార్మికుల జీవితాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను భేషజాలకు పోకుండా కొనసాగించడంతో పాటు బతుకమ్మ చీరల ఆర్డర్లకు సంబంధించిన జీవోను విడుదల చేయాలి. ఇది 35 వేల మంది కార్మికులు, వారి కుటుంబాలకు సంబంధించిన కీలకమైన సమస్య కాబట్టి వెంటనే ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. యార్న్ సబ్సిడీ విడుదల, చేనేత మిత్ర కొనసాగింపు, పరిశ్రమకు రావాల్సిన రూ. 270 కోట్ల బకాయిల విడుదల చేయాలి.

మిగతా 6లో..

# 370 సీట్ల టార్గెట్ సాధించాలి!



## బిజెపి కార్యకర్తలకు ప్రధాని మోడీ ఆదేశం

న్యూఢిల్లీ: తమతమ నియోజకవర్గాల్లో 'గత రికార్డులను కూడా ఛేదించండి' అంటూ ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి కార్యకర్తలను కోరారు. 'బిజెపి పార్టీకి 370 సీట్లు, బిజెపి నేతృత్వంలోని ఎన్డిఏ కూటమికి 400కు పైగా సీట్లను సాధించిపెట్టండి' అని కూడా ఆయన అన్నారు. ప్రజలు 'మరోసారి మోడీ ప్రభుత్వం' అంటున్నారని కూడా ఆయన తెలిపారు. ఉత్తరప్రదేశ్ లోని 10 లోక్ సభ నియోజక వర్గాల్లోని బిజెపి బూత్ కన్వీనర్లతో 'నమో యాప్' ద్వారా ప్రధాని మోడీ మాటామంతీ చేశారు. అట్టడుగు స్థాయిలో కూడా ప్రచారం ముఖ్యమని సూచించారు. అంతేకాక యోగి ఆదిత్యనాథ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న 'మహిళా సురక్ష' పథకాన్ని కూడ ప్రధాని మోడీ ప్రశంసించారు. అసాధ్యాలను సుసాధ్యం ఎలా చేశామో అంటూ మోడీ వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా రామ మందిర నిర్మాణం, ఆర్టికల్ 370 తొలగింపు, ఉచితంగా కొవిడ్ వ్యాక్సిన్ అందించడం, ట్రిపుల్ తలాక్ వ్యతిరేకంగా చట్టం తీసుకు రావడం తదితరాలను ఆయన ప్రస్తావించారు. ట్రిపుల్ తలాక్ విషయం గురించి చెబుతూ తమ కూతుళ్లు, సోదరీమణులను కాపాడినందుకు కేవలం ముస్లిం మహిళలే కాదు, ముస్లిం కుటుంబాలకు చెందిన పురుషులు కూడా ధన్యవాదలు తెలిపారన్నారు.

# కవిత మధ్యంతర బెయిల్‌పై సోమవారం తీర్పు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీలోని రౌస్ అ వెన్యూ కోర్టు తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. సోమవారం తీర్పు వెలువరించనుంది. అంతకు ముందు కవిత మధ్యంతర బె యిల్ పిటిషన్‌పై వాదనలు కొనసాగాయి. ఇడి దాఖలు చే సిన కౌంటర్‌పై రిజాయిండర్‌ను కవిత తరఫు న్యాయవాదు లు దాఖలు చేశారు. కుమారుడి పరీక్షల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ వేశారు. మధ్యంతర బెయిల్‌పై కవిత తరఫున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. అయితే బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్ష్యాలను ప్రభావి తం చేస్తారని, ఆమెకు వ్యతిరేకంగా చాలా ఆధారాలు ఉన్నాయని ఇడి వాదించింది. ఢిల్లీ లిక్కర్ స్కాంకు కవితే ప్రణాళిక రచించారన్న ఇడి, ఆమె తన ఫోన్ డేటాను డిలీట్ చేశారని కోర్టుకు వెల్లడించింది. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దని కవిత బెదిరించారని ఇడి ఆరోపించింది. మరోవైపు తన కుమారుడి పరీక్షల కారణంగా బెయిల్ ఇవ్వాలన్న కవిత వాదనను ఇడి వ్యతిరేకించింది. ఆమె చిన్న కుమారుడు ఒంటరి వాడు కాదని, తనకు సోదరుడు, కుటుంబసభ్యులు తోడుగా ఉన్నారని కోర్టుకు వెల్లడించింది. ఆమె కుమారుడి పరీక్షల్లో కొన్ని ఇప్పటికే అయిపోయాయని కోర్టు దృష్టికి తెచ్చింది. వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. 8న ఉదయం 10.30 గంటలకు మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై తుది ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు కోర్టు న్యాయమూర్తి కావేరి భవేజా తెలిపారు. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 20న వాదనలు కొనసాగనున్నాయి.

# కేసీఆర్‌ను వదిలిపెట్టం



- మునుగోడు ఉప ఎన్నికలో నిబంధనలకు విరుద్ధంగా ఫోన్ ట్యాపింగ్
- బీఆర్ఎస్ పార్టీ గుర్తింపు రద్దు చేయాలని ఈసీని కోరుతాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఫోన్ల ట్యాపింగ్, ఫామ్‌హౌజ్ ఫైల్స్ విషయంలో కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం వదిలినా తాము మాత్రం వదలబోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మునుగోడు ఉప ఎన్నికలో ప్రతిపక్ష పార్టీల నేతల ఫోన్లు ట్యాపింగ్‌కు గురయ్యాయనీ, ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ గుర్తింపు రద్దు చేయాలని ఈసీని కోరుతామని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక పార్టీ గుర్తు మీద గెలిచి మరో పార్టీలో చేరటం, మంత్రి పదవులు అనుభవించడం ఫిరాయింపుదారులకు సిగ్గు అనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఫిరాయింపులను ప్రోత్సహించడమే ఎజెండాగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుకెళ్తున్నారని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌పై జరుగుతున్న విచారణలో భయంకర మైన అంశాలు, సీనియర్ పోలీసుల అక్రమాలు బయటకు వస్తున్నాయనీ, అధికారాన్ని అడ్డుపెట్టుకుని కేసీఆర్ కుటుంబం బరి తెగించి ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేలా వ్యవహరించిందని ఆరోపించారు. 2014, 2019, 2024 ఎన్నికలతో పాటు, దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు, మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి ఫోన్ ట్యాపింగ్ చేశారనీ, ప్రయివేటు వ్యక్తులు, వ్యాపారుల ఫోన్లను ట్యాపింగ్ చేసి బెదిరించి కోట్లాది రూపాయలు వసూళ్లు చేశారని విచారణలో తెలుస్తున్నదని చెప్పారు.

మిగతా 6లో..

# సూర్యాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనపురి కాలనీ వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొట్టింది. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన కారు ఈ ఆటోను ఢీకొంది. ఈ సంఘటనలో నలుగురు మృతి చెందా రు. ప్రమాద స్థలంలో ఇద్దరు అక్కడికక్కడే మరణించగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మరణించారు. మృతుల్లో ఏడేళ్ల బాలుడు కూడా ఉన్నాడు. స్థానికులు, సూర్యాపేట రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారి 65పై వెళ్తున్న ఆటో ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. అదే సమయంలో వెనుక నుండి వచ్చిన కారు ఈ ఆటోను ఢీకొట్టడంతో అందులో ఉన్న సరితా రెడ్డి (49), లూనావత్ రుక్కమ్మ (55), వేదశ్విని (17), మోక్షిత్ (7) మృతి చెందారు. మృతులు అర్వపల్లి మండలం, చెందిన వా రుగా గుర్తించారు. మృతులు ఆటోలో సూర్యాపేటకు వెళ్తూ మార్గమధ్యలో ప్రమాదం జరగడంతో ఆటోలో ఉన్న 17 మందిలో నలుగురు మరణించగా, 13 మందికి తీవ్ర గా యాలయ్యాయి. క్షతగాత్రులను సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులను జిల్లా కలెక్టర్ వెంకట్రావు, సూర్యాపేట డిఎస్పి రవి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో తీ వ్రంగా గాయపడటంతో కొంతమందిని మెరుగైన చికిత్స కో సం హైదరాబాద్ తరలించినట్టు వైద్యులు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
05-04-2024



## బార్ అసోసియేషన్ ప్రతినిధులను సత్కరించిన సహాయ ఫౌండేషన్




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ బార్ అసోసియేషన్ ప్రతినిధులను సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గురువారం బోధన్ పట్టణంలోని కోర్టు సముదాయ భవనంలో గల బార్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఈరడి పోశెట్టి, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు లను సహాయ ఫౌండేషన్ అధ్యక్షుడు శివ కుమార్ శాలువాతో ఘనంగా సత్కరించారు. మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గంగారెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కనులవిందుగ, శిఖర, శ్రీరామ, విగ్రహ ప్రతిష్టాపన

### హాజరైన ప్రముఖ రాజకీయనాయకులు

### శ్రీరాముని ప్రసాదంగా మహా అన్నదానం







టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ కేంద్రంలో గురువారం లక్ష్మణ సహిత సీతా రామాంజనేయస్వామి దేవతల విగ్రహాలను, శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ విద్యారణ్య భారతీస్వామి చేతుల మీదుగా, కనులవిందుగా ప్రతిష్టాపన జరిగింది. ఆయన స్వయాన రామాలయ గుడిపైకి ఎక్కి శిఖర ప్రతిష్ట చేశారు. ఋత్వికులు, ఉదయం నుండి శాంతిపాఠము, గణపతి పూజ, కర్మణాః, పూజ్యః, హోవాచనము, మంటపస్థాపిత దేవతప్రాతః కాల పూజలు, మహాసంకల్పపఠనము, హోమము, గర్తన్యాసం, రత్నన్యాసం, బీజ న్యాసం, ధాతున్యాసం సంస్కారాలు గావించారు. అలాగే ఉదయం గం- 9 -44 నిమిషాలకు సద్గురు శంకరాచార్య శ్రీ విద్యారణ్య భారతీస్వామి వేదమంత్రాలతో శిఖర ప్రతిష్టణ చేశారు.అలాగే సంకల్పిత దేవత, యంత్ర విగ్రహా, ధ్వజస్తంభ, స్థిర ప్రతిష్ట గావించారు. అనంతరం భక్తులకు పండ్లు ప్రసాదంగా ఇచ్చి ఆశీర్వాధం చేశారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, మనుషులు దేవాలయానికి వెల్లి, మనసా, కర్మణా నమ్మి ప్రశాంతంగ యుండి ప్రార్థన చేస్తే, మనకు కావలసినవన్ని భగవంతుడు కల్పిస్తాడని అన్నారు. నిర్వకులు వచ్చిన భక్తులకు రాములవారి ప్రసాదంగా మహా అన్నదానం నిర్వహించారు. అంతేకాకుండా భక్తులకు ఎండవలన ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చల్లని మంచినీటి వసతి, షామియానాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాపరిషద్ ఛైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు, పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ఆర్మూర్ ఎమ్మేల్లె పైడి రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మేల్లె ఆశన్నగారి జీవన్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి, విజి గౌడ్, పల్లె గంగారెడ్డి, విచ్చేశారు. వీరిని మాక్లూర్ వాస్తవ్యులు, దేవాలయానికి పెద్దమొత్తంలో ధన రూపేనా సహరకరించిన, నిజామాబాద్ మాజీ అర్బన్ ఎమ్మేల్లె, బిగాల గానేష్ గుప్త సాధరంగా ఆహ్వానించారు. కార్యక్రమములో చుట్టుప్రక్కల గ్రామాలప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామున్ని దర్శించుకున్నారు. రామాలయ కమిటి ముఖ్య అథితులను, దేవాలయనికి సహాయం అందించిన సురేందర్ రావు ను,అలాగే విగ్రహాలు, ఉత్సాహ విగ్రహాలను అందించిన వారిని షాలువాలతో సన్మానించింది. అలాగే కార్యక్రమానికి సహకరించిన యువతకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## కార్యకర్తల కుటుంబానికి బీజేపీ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది : వడ్డేపల్లి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఓబీసీ నాయకులు రామ్మోహన్ కుమారుడు బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడిన పవన్ ను కూకట్ పల్లిలోని ఒమిని ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. పేషెంట్ కు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తల కుటుంబానికి బీజేపీ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## బూత్ స్థాయి విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలి

### వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శ్రీకర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 5వ తేదీ శుక్రవారం కూకట్ పల్లి ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించబోతున్న బూత్ స్థాయి, ఆపై స్థాయి నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు తప్పక పాల్గొనాలని సూచించారు. నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా నాయకులు, అన్ని డివిజన్ల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, వివిధ మోర్చా నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట గొప్ప వరం : జగదీశ్వర్ గౌడ్

### సిఎంఆర్ఎఫ్ - ఎల్ఓసి చెక్కు అందజేత..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వివేకానంద నగర్ డివిజన్,రాజీవ్ గృహకల్ప నివాసితులు సిహెచ్ ఆంజనేయులు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి, సి ఏం ఆర్ ఎఫ్ - ఎల్ ఓ సి ద్వారా మంజూరైన 1,30,000/- ఒక లక్ష యాభై ముపై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సి ఏం ఆర్ ఎఫ్ - ఎల్ ఓ సి మంజూరి పత్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి అందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్...

## యువత రాజకీయాల్లో మరింత రాణించాలి

### కాంగ్రెస్‌లో చేరిన ఆల్విన్ కాలనీ డివిజన్ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సమాజ శ్రేయస్సు కోసం యువత ముందుకు రావాలని, రాజకీయాల్లో యువత రాణించినప్పుడే రాష్ట్ర పురోగతి లభిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శేలింగంపల్లి నియోజకవర్గం లోని ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన యువనేత రామకృష్ణ గౌడ్ ను చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రికి కలసి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువనేత రామకృష్ణ గౌడ్ కు అనిల్ రెడ్డి కు పార్టీ కండువా వేసి అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

## హయత్ నగర్‌లో శ్రీ భవాని టైర్స్ మల్టీ బ్రాండ్ షోరూం ప్రారంభోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ బిల్డింగ్ ఎదురుగా గురువారం శ్రీ భవాని టైర్స్ మల్టీ బ్రాండ్ షోరూం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు బొడ్డుపల్లి గణేష్ నూతన టైర్ల షోరూంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తన తల్లిదండ్రులతో కలసి నూతన టైర్ల షోరూమ్ ను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీ భవాని టైర్స్ నిర్వాహకులు బొడ్డుపల్లి గణేష్ మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాల వాహనదారులందరికీ అందుబాటులో ఉండేలా నూతనంగా శ్రీ భవానీ టైర్స్ షోరూమ్ ప్రారంభించడం జరిగిందన్నారు.తమ షోరూంలో అన్ని రకాల టైర్లు అమ్మకాలు,వీల్ అలైన్మెంట్ సేవలు అందించడం జరుగుతుందన్నారు.త్రీ డీ చక్రాల అమరిక, కంప్యూటరైజుడ్ వీల్ బ్యాలెన్సింగ్, నైట్రోజన్ ఫిల్లింగ్ సర్వీసులు తమ ప్రత్యేకత అన్నారు. హయత్ నగర్ పరిసర ప్రాంతాల వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కస్టమర్ల నమ్మకమే తమ పెట్టుబడిగా వినియోగదారులందరికీ నాణ్యతతో కూడిన సేవలను అందిస్తామని బొడ్డుపల్లి గణేష్ తెలిపారు.మరిన్ని వివరాల కోసం 9985556776 లేదా 7670976776 ఫోన్ నెంబర్ లలో సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

## మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

### ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా ఫతేనగర్ డివిజన్లోని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి ని పరిచయం చేస్తూ కూకట్పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్ ఎంపీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.. ఎన్నోవేల కోట్ల రూపాయలతో బి.ఆర్.ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర గామి రాష్ట్రంగా నిలబెట్టారని గుర్తు చేశారు.. శాంతిభద్రతలు విషయంలో అత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ కంట్రోల్ రూమ్, ఎక్కడికి అక్కడ ఫ్లైఓవర్లు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ తో పాటు సిసి రోడ్లు, పార్కులు ఇంకా ఎంతో అభివృద్ధి చేశారని..అంతేకాకుండా మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని.. ఇందుకు నిదర్శనమే ఫతేనగర్ లో నిర్మించిన ఎస్టిపి ప్లాంటును చూస్తే అభివృద్ధికి ఆ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంత కృషి చేశారో అర్థం అవుతుందని అన్నారు... చేసిన అభివృద్ధికి మనం ఓట్లు వేసి బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజారిటీ ఇద్దామని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్.. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను కలిసిన గజం శ్రవణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థ నారాయణపూర్



భువనగిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన చేనేత సమస్యల గురించి చర్చ చేయడం జరిగినది సంస్థాన్ నారాయణపురం మండలం పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గజం శ్రవణ్ కుమార్

## ధన్వంతరి విగ్రహ ప్రతిష్టకు హాజరైన

### కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపూర్

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో వివేకానంద మెడికల్ సెంటర్ లో డాక్టర్ గొల్లూరి రమేష్ ప్రతిష్టించిన ధన్వంతరి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కొండూరు భాస్కర్, పెద్దగోని వెంకటేష్ గౌడ్, పాక సతీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (05-04-24)f_times of varha main (13-2).qxd 4/5/2024 4:59 AM Page 3


టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
05-04-2024


# జాన్కంపేట్‌లో యువకుల మధ్య ఘర్షణ

**జాన్కంపేట్‌లో కల్లు సీసా పోట్ల కలకలం**

**ఇద్దరికి తీవ్రగాయాలు.. ఆసుపత్రికి తరలింపు**

**పోలీసుల అదుపులో నిందితుడు..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి









ఇద్దరి మధ్య మాటమాట పెరగడంతో ఓయువకుడు వెంట తెచ్చుకున్న కల్లు సీసాతో మరో ఇద్దరిపై దాడికి పాల్పడి పొడవడంతో గాయాలైన ఘటన ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో చోటుచేసుకుంది.. స్థానికుల వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన షేర్ల అనిల్ అతని మిత్రులతో కలిసి ఓహోటల్ లో చాయ్ తాగుతుండగా అదే గ్రామానికి చెందిన కల్లు ముస్తేదారు అయిన రమేష్ గౌడ్ అనే యువకుడు అక్కడికి వచ్చాడు. ఈక్రమంలో వారిద్దరి మధ్య ఓవిషయంలో గొడవ జరిగి మాటమాట పెరిగింది ఈ క్రమంలో రమేష్ గౌడ్ ఘటనా స్థలానికి దగ్గరలో గల తన కల్లు బట్టిలో నుండి ఓ ఖాళీ కల్లు సీస తీసుకువచ్చి షేర్ల అనీల్ తలపై పగలగొట్టి అనీల్ కడుపులో, మెడపై సీసాతో పొడిచాడు. దీంతో అనీల్ కు తీవ్రంగా రక్త స్రావం జరిగింది. ఇదిగమనించిన అనీల్ మిత్రులు రమేష్ ను వారించేందుకు ప్రయత్నించగా వారిపై సైతం సీసాతో దాడికి పాల్పడ్డాడు. దీంతో వారికి సైతం గాయాలయ్యాయి. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించి బాధితులను వెంటనే నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులను విచారించి నిందితుడు రమేష్ గౌడ్ ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## కాంగ్రెస్‌లో చేరిన శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్, జెడ్పిటిసి, కౌన్సిలర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



శంకర్‌పల్లిలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. శంకర్‌పల్లి మున్సిపల్ ఛైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మండల జడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు చంద్రమౌళి, లక్ష్మమ్మరాంరెడ్డి, అశోక్, శ్వేత పాండురంగారెడ్డి, శ్రీనాథ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు రజిని శ్రీనివాస్, మహమూద్, నాయకులు బాలకృష్ణారెడ్డి, రాజేశ్వర్ గౌడ్, రఘునందన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి పార్టీని వీడారు. చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం హస్తం కండువాలు వేసి ఆహ్వానించారు. లోక్‌సభ ఎన్నికల వేళ నియోజకవర్గంలో కీలక నేతలు పార్టీ మారడం చర్చనీయాంశమైంది. కార్యక్రమంలో పిసిసి సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ప్రకాష్, నాయకులు ఎజాస్, కాశెట్టి మోహన్ ఉన్నారు.



## జాన్కంపేట్ లో ఇఫ్తార్ విందు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



పవిత్రరంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జాన్కంపేట్ మైనార్టీల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈమేరకు ఎంపీటీసీ సంజీవ్‌తో పాటు పలు పార్టీలకు చెందిన నాయకులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. మైనార్టీ సోదరులు, హిందూ సోదరులు, వివిధ పార్టీల నాయకులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ముస్లిం మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని,అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.రంజాన్ ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలు స్తాయని,సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా



పలువురు పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జహీర్, నాయకులు రాధాకిషన్ గౌడ్, విజయ్ గౌడ్, లక్ష్మణ్,అగ్గు భూమన్న, రాజగౌడ్, మోహన్, మైనారిటీ నాయకులు సదర్,అంజాద్, ఉపాధ్యక్షులు అశ్రఫ్, అబ్దుల్ భారీ, వసీం, షేక్ హుస్సేన్, భారీ, అన్వర్, రఫీక్, అశ్వక్ హుస్సేన్, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో బిఆరెస్ కార్యకర్త సాకలి శ్రీనివాస్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రామాయంపేట పిఎసిఎస్ ఛైర్మన్ బాదే చంద్రం మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నంద్యాల బాల్రెడ్డి కోఆప్షన్ సభ్యులు మహ్మద్ గౌస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బరాజ గౌడ్ వెంకట్ గౌడ్ నగేష్ మోహన్ రెడ్డికేశాల యాదగిరి సాకలి రవి తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష

**హాజరుకానున్న బీజేపీ పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు**


టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి




కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది రైతులకు ఇచ్చినటువంటి హామీలు మొట్టమొదటగా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని వరికి ప్రతి క్వింటాలుకు అదనంగా 500/-చెల్లించాలి రైతు కూలీకి 12 వేల రూపాయలను చెల్లించాలి రైతుబంధు ఎకరాకు 15 వేల రూపాయలు అకౌంట్లో వేయాలి నష్టపోయినటువంటి పంటకు నష్టపరిహారం చెల్లించాలని రేపు మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా వద్ద కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఉదయము 10 గంటలకు సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నాము ఇట్టి దీక్షకు ముఖ్యఅతిథిగా బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు గారు విచ్చేస్తున్నారు కార్యకర్తలు రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరుచున్నాను.

## వాగులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామ శివారు వాగులో గురువారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు రూరల్ ఎస్ఐ నాగ్ నాథ్ తెలిపారు. నీటిలో కుళ్లిపోయి గుర్తు పట్టలేని స్థితిలో మృతదేహం ఉందని అన్నారు. మృతుని ఒంటిపై నీలి రంగు జీన్స్ ప్యాంటు, నలుపు రంగు బెల్టు ఉందని ఆయన తెలిపారు. 30 నుండి 30 సంవత్స రాల మధ్య ఉంటుందని, 5.4 అడుగుల ఎత్తు ఉంటుందని ఆయన తెలిపారు. ఎవరైనా గుర్తు పట్టిన, వివరాలు తెలిసిన పోలీస్ స్టేషన్ లో సమాచారం అందివ్వాలని ఎస్.ఐ.నాగ్ నాథ్ కోరారు.

# అనుదినం వేధింపులపై పోలీసుల విచారణ ముమ్మరం

**పోలీసుల అదుపులో వసూల్ రాజాలు**

**బాధితుల ఫిర్యాదుతో వెలుగులోకి వస్తున్న విస్తుపోయే నిజాలు**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ గా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా ఉండాల్సిన జర్నలిజం. పత్రికా స్వేచ్ఛలు కొంతమంది కేటుగాళ్ల వ్యవహార శైలి కారణంగా రోజు రోజుకు అబాసుపాలవుతున్నది. ఎటువంటి అర్హతలు లేకున్నా కొంతమంది వ్యక్తులు జర్నలిస్టుల ముసుగులో సాగిస్తున్న వసూళ్ల వ్యవహారం తాజాగా రాయపర్తి మండలంలో పోలీస్ స్టేషన్ కు చేరడం కలకలం రేపుతున్నది. రాయపర్తి మండలంలోని 39 గ్రామాలలో విధులు నిర్వర్తిస్తున్న అన్ని ప్రభుత్వశాఖల ఉద్యోగులను సమయపాలన పేరుతో కొందరు వసూల్ రాజాలు తాము అనుదినం విలేకరులమంటూ చేస్తున్న వేధింపులకు తాళలేక బాధితులు పోలీసులను ఆశ్రయించిన సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే..... మండలంలోని కొలనుపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఈనెల 01న పాఠశాల విధులకు 15 నిమిషాలు ఆలస్యంగా హాజరైనట్లు సమాచారం. ఇదే అదునుగా భావించిన మండలానికి చెందిన ఓ ఇద్దరు వ్యక్తులు పాఠశాలకు చేరుకొని సదరు ఉపాధ్యాయ బృందంతో తాము విలేకరులమని చెబుతూ విధులకు సమయపాలన పాటించకుండా ఎలా హాజరవుతారు అంటూ వాగ్వివాదానికి దిగినట్లు తెలిసింది. అంతేగాక ఉపాధ్యాయ బృందంపై నానా దుర్భాషలాడుతూ మహిళా ఉపాధ్యాయురాలి విధులకు ఆటంకం కల్పించడంతో సదరు ఉపాధ్యాయులు డయల్ హండ్రెడ్ కు ఫోన్ చేసి సమాచారం అందజేయడంతో పాటు, మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు చేరుకొని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. బాధిత ఉపాధ్యాయుల ఫిర్యాదుతో మండలంలో ఉద్యోగులను అనుదినం వేధింపులకు గురిచేస్తున్న స్వయం ప్రకటిత విలేకరుల వ్యవహారశైలిపై స్థానిక ఎస్సై వద్దే సందీప్ కుమార్ సమగ్ర విచారణ చేపట్టగా విస్తుపోయే విధంగా వసూళ్ల పర్వంకు సంబంధించిన సంఘటనలు, ఆధారాలు వెలుగులోకి వస్తున్నట్లు తెలుస్తున్నది. దీంతో సదరు వసూల్ రాజాలను ఒకరు రాయపర్తి మండల కేంద్రంలో బెల్ట్ షాప్ నడిపిస్తుంటారు, మరొకరు ప్రవేట్ కంపెనీ చిట్ ఫండ్ మేనేజర్ గా వ్యవహరిస్తున్నారు. వీరిని పోలీస్ స్టేషన్కు పిలిపించుకొని విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై స్థానిక ఎస్సై వద్దే సందీప్ కుమార్ ను వివరణ కోరగా బాధితుల ఫిర్యాదుతో వసూల్ రాజాల వ్యవహార శైలిపై సమగ్రంగా విచారణ జరుపుతున్నామని, అధికారుల ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని వివరించారు.

## కుర్నాపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ : డిఎల్పీఓ సాయిబాబా

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని బోధన్ డిఎల్పిఓ సాయిబాబా ఆకస్మిక తనిఖీ చేశారు.గ్రామంలో పారిశుధ్య పనులను మరియు నర్సరీలను ప్రత్యేక అధికారి,మిషన్ భగీరథ ఏఈ.గబ్బర్ సింగ్,కార్యదర్శి హేమతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా డిఎల్పిఓ సాయిబాబా మాట్లాడుతూ... గ్రామంలో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని, డ్రైనేజీలో రోడ్లపై చెత్త లేకుండా శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని నర్సరీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పేరుకుపోయిన ఇంటి పన్ను బకాయిలను పకడ్బందిగ వసూలు చేపట్టాలని సూచించారు.ఇప్పటికే సుమారు 70శాతం ఇంటిపన్నులు వసూలు చేయడం పట్ల డిఎల్పిఓ సాయిబాబా కార్యదర్శి, సిబ్బందిని అభినందించారు.గ్రామంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ప్రజలకు తాగునీరు అందించాలని సూచించారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.డిఎల్పిఓ వెంట గ్రామ ప్రత్యేక అధికారి మిషన్ భగీరథ ఏఈ గబ్బర్ సింగ్, కార్యదర్శి హేమ, జూనియర్ అసిస్టెంట్ నరేష్, కారోబార్ పాండు,సుధాకర్ తదితరులు ఉన్నారు.

## వచ్చే విద్యా సంవత్సరంలోపు విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్స్ సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



గురువారం నాడు కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాల పిల్లలకు యూనిఫామ్ (డ్రెస్సెస్) స్టిచ్చింగ్ పై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలోని కేజీబివి, టిఎస్ఎంఎస్, ప్రభుత్వ పాఠశాలలో (లోకల్ బాడీస్) టీడబ్ల్యు పిఎస్, ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్స్, టిఆర్ఐఈఎస్, మోడల్ స్కూల్స్ తదితర (872) విద్యాసంస్థలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్, డ్రెస్సెస్ (స్టిచ్చింగ్) చేపించేందుకు ప్రణాళికలు వెంటనే సిద్ధం చేయాలని, ప్రస్తుతం డిమాండ్ అంచనా మేరకు (మెజర్మెంట్స్) కొలతలు, తీసుకొని మ్యాచింగ్ ప్రకారం వచ్చే విద్యా సంవత్సరంలోపు అందించేందుకు పక్కా ప్రణాళికతో సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం (1563) మంది డిఆర్డిఏ, స్వయం సహాయక బృందాల సభ్యులు ముందుకు వచ్చారని, వారి ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 47 వేల 453 మంది విద్యార్థిని,విద్యార్థులకు రెండు జతల చొప్పున (94,906) జతల యూనిఫామ్, డ్రెస్సెస్ (స్టిచ్చింగ్) చేపించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ ఉన్న సంబంధిత గ్రామాలు, పట్టణాలలోని స్వయం సహాయక సంఘాల నుండి ప్రభుత్వ సూచనల మేరకు యూనిఫామ్స్ కుట్టించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ట్రైబల్ వెల్ఫర్ , మైనార్టి, సంక్షేమ శాఖల అధికారులు నరసింహ స్వామి, బాలరాజు, ఎర్రయ్య, శ్రీనివాస్, అడిషనల్ డిఆర్డిఓ జయశ్రీ, మెప్మా పిడి విజయ, డిఆర్డిఏ పిడి నళిని, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 05-04-2024




## అక్కన్నపేట అడవి ప్రాంతం అంటుకుంటుంది

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా రామయంపేట మండలం అక్కన్నపేట శివారులోని అడవి ప్రాంతంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చిల్లరగాయి. వందల ఎకరాల్లో అడవిలోకి మంటలు వ్యాపిస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు. ఈ సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. పెద్ద ఎత్తున మంటలు చిల్లర ఎగడంతో అడవి జంతువులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు తెలుపుతున్నారు.

# ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిజేపీ, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం

**బిఆర్ఎస్‌కు పదేళ్లు అధికారం ఇస్తే ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదు**

**వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు తథ్యం**

**కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి భర్ల సహదేవ్**

**నూతనంగా నియామకమైన సహదేవ్ కు ఘనసన్మానం**



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

లోక్ సభ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందం చేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి భర్ల సహదేవ్ అన్నారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సహదేవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి పదేళ్లు అధికారం ఇస్తే రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే పదేళ్లలో లబ్ధి పొంది, ప్రజాధనాన్ని దోచుకుందని ఆరోపణలు చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ పూర్తిగా అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అధికారం కోల్పోగానే మతిభ్రమించి మాట్లాడుతూ వంద రోజుల కాంగ్రెస్ ప్రజాపాలనపై ఆరోపణలు చేయడం వారి అధికార దాహానికి నిదర్శనమన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును ప్రతి గడపకు చేరవేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిదంగా శనివారం తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ జనజాతర సభకు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లాలని పిలుపునిచ్చారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధిగా తనకు బాధ్యతలు అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తపరుస్తూ, తన నియామకానికి సహకరించిన శాసనసభ్యులు కే.ఆర్.నాగరాజు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహదేవ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సమ్మెట సుదీర్ గౌడ్, సీనియర్ నాయకులు మహ్మద్ అఫ్సర్, చిదురాల కుమారస్వామి, సమ్మెట రాంబాబు గౌడ్, కొండేటి బాలకృష్ణ, మల్లెపాక సమ్మయ్య, శివరాత్రి ఎల్లస్వామి, చెరుపెల్లి బాబు, షబ్బీర్, చంద్రమౌళి, చింత బాబు, బొక్కల భాస్కర్, బొంత స్వామి, బొంత వెంకన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకూడదు

- క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలి
- జిల్లా స్థాయిలో మానిటరింగ్ సెల్ ఏర్పాటు
- నీటి ఎద్దడి ప్రాంతాలలో తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు
- అధికారులతో సమీక్షలో జిల్లా ప్రత్యేక అధికారి శరత్
- నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

తాగునీటి సరఫరాలో ఎక్కడ కూడా ప్రజలకు ఏ చిన్నపాటి ఇబ్బంది సైతం తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరించాలని నిజామాబాద్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో గురువారం ఆయన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి తాగునీటి సరఫరా తీరుతెన్నులపై మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీర్లు, ఎంపీడీఓలతో సమీక్ష నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరా పరిస్థితి గురించి సంబంధిత అధికారులు స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శరత్ మాట్లాడుతూ.., ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా తీరును అనునిత్యం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే అనుమతుల కోసం వేచి చూడకుండా యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారనే మాటకు తావులేకుండా బాధ్యతాయుతంగా, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అవసరమైన చోట వ్యవసాయ బోరుబావులను అద్దెకు తీసుకోవాలని, ఎలాంటి ప్రత్యామ్నాయాలు లేనిపక్షంలో చివరి ప్రయత్నంగా నీటి రవాణా కోసం ట్యాంకర్లను వినియోగించాలని తెలిపారు. అద్దె ట్యాంకర్ల వినియోగం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, వాటి వినియోగానికి సంబంధించిన పూర్తి వివరాలను స్పష్టమైన ఆధారాలతో రికార్డులలో పొందుపర్చాలని సూచించారు. జిల్లాలోని 33 మండలాల పరిధిలో గల 792 నివాస ప్రాంతాలకు ప్రధానంగా శ్రీరాంసాగర్, సింగూరు నుంచి తాగునీటి లభ్యత ఉండగా, పై రెండు జలాశయాల్లోనూ సరిపడా నీటి నిలువలు అందుబాటులో ఉన్నందున తాగునీటి విషయమై ప్రజలు అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రధానంగా మంచి నీటి సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు హితవు పలికారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపీఓలతో కూడిన బృందాలను క్లస్టర్ అధికారులుగా నియమిస్తూ క్షేత్ర స్థాయిలో నీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సూచించారు. వాట్సప్ గ్రూప్ లను ఏర్పాటు చేసుకుని మంచి నీటి వ్యవస్థ తీరుతెన్నులను నిశితంగా సమీక్షించుకోవాలని అన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమించబడిన జిల్లా స్థాయి అధికారులు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ, ఎక్కడైనా లోపాలు గమనించిన వెంటనే వాటిని సరిదిద్దాలని, తమంచి నీటి వ్యవస్థ తీరుతెన్నుల నిశిత పరిశీలనకై జిల్లా స్థాయిలో కలెక్టరేట్లో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా పూర్తి స్థాయిలో నిర్ణీత పరిమాణంలో నీటి సరఫరా జరుగుతోందా లేదా అన్నది మండల అధికారులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు సరిచూసుకోవాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రస్తుత వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సమస్య తెరపైకి రాకుండా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. నీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**త్రాగునీటి సరఫరా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాం...**

**జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., తాగునీటి సరఫరా పర్యవేక్షణ కోసం జిల్లా అధికారులను మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. మున్సిపల్ పట్టణాలలో బల్దియాల కమిషనర్లు, గ్రామాలలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలోని 33 మండలాలు, నాలుగు మున్సిపల్ పట్టణాలలో 792 నివాస ప్రాంతాలు ఉండగా, వాటిలో 37 నివాస ప్రాంతాలలో నీటి కొరతను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతేకాకుండా ఆయా చోట్ల నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నామని, అవసరమైన చోట బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు జరిపిస్తున్నామని అన్నారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల ప్రాంతాలను సైతం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నీటి సరఫరా తీరుతెన్నుల గురించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులకు కూడా సెలవులు రద్దు చేస్తున్నామని, ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున ఇప్పటికే ఎంపిడిఓలు, తహసీల్దార్లకు సెలవులు రద్దు చేయబడ్డాయని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నందగోకులలో గ్రామ సభ

**హాజరైన ప్రత్యేక అధికారి సుధాకర్ దేశ్ముఖ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా నిజాంపేట వండర్ పరిధిలోని నందగోకుల గ్రామంలో గురువారం గ్రామ ప్రత్యేక అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్యలు తీర్చాలని కోరారు. గ్రామంలో నీటి సమస్య బాగా ఉండటం వలన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారికి సూచనలు చేశారు దీనికి ప్రత్యేక అధికారి సానుకూలంగా స్పందించి ఒకటో వార్డులో నూతన బోరు మోటర్ దించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మాజీ వార్డు మెంబర్లు ప్రజలు ఆశ వర్కర్లు అంగన్వాడి కేంద్రాల వారు పాల్గొన్నారు

## బడ్జెట్ లేదు.. నీరు పోయడం లేదు..?



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా రామయంపేట మండలంలోని అక్కన్నపేట, తోనిగండ్ల,లక్ష్మాపూర్,జాన్సీ లింగాపూర్, కాట్రియాల, అడవి ప్రాంతంలో సాసర్ ఫీట్లలో నీరు లేక మూగజీవులు ఇబ్బందులు పడుతున్నాయి. మెదక్ జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరగడం వలన భూగర్భ జలాలలో నీరు ఇంకి పోయింది. వేసవికాలం ఎండల తీవ్రత విపరీతంగా ఉండటమే కాకుండా చెరువులు కుంటల్లో నీరు లేక మూగజీవులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి ప్రతి సంవత్సరం సాసర్పేటలో నీరు పోసేసి సిబ్బంది బడ్జెట్ లేకపోవడంతో నీరు పోయడం వదిలేశారు.

## కానిస్టేబుల్ శ్రీనివాస్‌కు ఉత్కృష్ట పురస్కారం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ నవాతే శ్రీనివాస్ (పీసీ నంబర్ 1917) ఉత్కృష్ట అవార్డును అనుకున్నాడు. శ్రీనివాస్ ప్రస్తుతం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో స్విమ్మింగ్ కోచ్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఈయన సేవలకు మెచ్చిన తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ సేవా పురస్కారాన్ని అందజేసింది. 20 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్న శ్రీనివాస్ ఈసారి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందజేసిన ఉత్కృష్ట అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్, అడిషనల్ డీజీపీ అభిలాష్ బిస్తా చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, బోధన్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది. గురువారం పట్టణంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 40 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు చేసుకోవడం జరిగిందని అధ్యక్షుడు సంగయ్యానంద్ తెలిపారు. 10 మందికి శస్త్ర చికిత్సకు పంపడం జరిగిందన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యులకు అధ్యక్ష, కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రావు, మెడివిజన్ ఐ కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాటకు వేళాయె..

**దేవాలయ ఎండోమెంట్ అధికారి భిక్షమాచారి**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

గుంజేడు ముసలమ్మ దేవస్థానం వద్ద 2024-25 సంవత్సరానికి వివిధ సరుకులు అమ్ముకునేందుకు వేలంపాట నిర్వహించనున్నట్లు ఎండోమెంట్ అధికారి భిక్షమాచారి అన్నారు. గురువారం గుంజేడు ముసులమ్మ ఆలయంలో ఓ ప్రకటనలో బిక్షమాచారి మాట్లాడుతూ టెండర్ వేలం పాట ఈ నెల 10వ తేదిన చేపడుతున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ అధికారులు నిర్ణయించిన తల నీలాలు సేకరించుకునే హక్కు, కొబ్బరికాయలు, పసుపు కుంకుమ విక్రయించే హక్కు, ధాన్యం, పత్తి సేకరించే హక్కు, పూజ సామగ్రి, ఫోటోలు విక్రయించే హక్కుకు సంబంధించి బహిరంగ వేలం పాటను నిర్వహించనున్నారు. వేలం పాటలో పాల్గొనే వారు ఈ నెల 8వ తేదీ ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు దేవస్థానం వద్ద రూ.500 చెల్లించి టెండర్ రసీదు పొందాలన్నారు. ఈ నెల 10వ తేదీ బుధువారం ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు దేవస్థానం వద్ద సీల్ వేసిన బాక్స్ ద్వారా షెడ్యూల్ స్వీకరించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12:10 నుంచి వేలం పాట నిర్వహిస్తామన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
05-04-2024
5

# అంగరంగ వైభవంగ ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు

### యాగం మహా పూర్ణాహుతి, చక్ర స్నానం, శ్రీపుష్ప యాగం

### ఇలలో మహో వైకుంఠం ఇందూరు తిరుమల

### శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయరు స్వామి, ఆచార్య గంగోత్రి రామానుజదాస్ స్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ రూరల్ పరిధిలోని నర్సింగ్ పల్లి లో గల ఇందూరు తిరుమల లో నిర్వహిస్తున్న తిరుమల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందూరు తిరుమల దశమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు యాగశాలలో మహా పూర్ణాహుతి అనంతరం భక్తులను ఉద్దేశించి దేవనాథ జియర్ స్వామి, ఆచార్య గంగోత్రి రామానుజదాస్ స్వామి వారు ప్రవచనాలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో 6వ రోజు మహా పూర్ణాహుతి అనంతరం స్వామి వారికి చక్ర స్నానం కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ పుష్కరిణిలో స్వామివారికి చక్ర స్నాన కార్యక్రమాన్ని దేవనాథ జియర్ స్వామి వారు, గంగోత్రి స్వామి వారు వేద పండితులు, అర్చక స్వాములు నిర్వహించారు. సాయంత్రం వేలాది పువ్వులతో శ్రీపుష్ప యాగం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దేవనాథ జియర్ స్వామి వారు మరియు ఆచార్య గంగోత్రి రామానుజ దాస్ స్వామి వారు ప్రవచించారు. మనుషులు సదా భగవంతునికి కృతజ్ఞాత పూర్వకంగా ఉండాలన్నారు. భగవంతుడు లోక కార్యం మనుషుల ద్వారా చేస్తారు అని అన్నారు. భగవంతుడి కృప వల్లనే మనిషి గొప్పగా ఎదుగుతాడు అని అన్నారు. భగవంతుడు లోక కార్యానికి మనుషులను ఎంచుకుంటాడు అని అన్నారు. భగవంతుడు మనల్ని ఎంచుకునేందుకు అర్హత సాధించాలి అని అన్నారు. మనిషి లోపల భూత దయ ప్రకృతి పట్ల ప్రేమ దేశ భక్తి ఉండాలన్నారు. భగవంతుడు అన్ని కార్యాలను మనుషుల ద్వారానే చేస్తారు కాబట్టి ఆ మనిషి మనమే ఎందుకు కావద్దు అనే తపన ఉండాలి అని అన్నారు. కలియుగంలో హరి నామమే మోక్ష మార్గం కాబట్టి ప్రతి క్షణం హరి నామం జపిస్తూ ఉండాలి అని అన్నారు. మనిషి తాను మోక్ష మార్గాన్ని అనుసరిస్తు సాటి మనిషికి కూడా మోక్ష మార్గాన్ని చూపెట్టాలి అని అన్నారు. ఇందూరు తిరుమల ఇలలో మరో వైకుంఠంగా వెల్గొనన్నుదన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రముఖ నిర్మాత దేవనాథ జియర్ స్వామి, గంగోత్రి రామానుజ జియర్ స్వామి, ఆలయ ధర్మకర్తలు నర్సింహ్మా రెడ్డి దంపతులు, శిరీష్ రెడ్డి దంపతులు, నర్సింహారెడ్డి దంపతులు, విజయసింహా రెడ్డి దంపతులు, హరీష్ దంపతులు, సుధర్శన్ రెడ్డి దంపతులు ఎంపీటీసీ రాములు, ఫోటో గంగాధర్, రవీందర్ యాదవ్, నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, రమేష్ భాస్కర్, నరేందర్, రాజేశ్వర్, సాయిలు, గంగా రెడ్డి, ప్రమోద్, సురేష్, రవి, భూం రెడ్డి, యాజ్ఞాచార్యులు సత్యన్నారాయణ ఆచార్యులు, శ్రీకరాచార్యులు రోహిత్, కుమారాచార్యా విజయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో వరి డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలి

### అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో డబ్బులు తమ ఖాతాలలో జమ అయ్యేలా చూడాలని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాల నిర్వహకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యాబ్ ఆపరేటర్లు రైతుల వివరాలు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు ట్యాబ్ ఆపరేటర్లు బాధ్యతాయుతంగా రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాయ గౌడ్, డి సి ఓ చంద్రప్రకాష్, డిఎం సివిల్ సప్లై జగదీశ్వర్, పిడిఎం సాయిలు, ఏపిఎం గంగాధర్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ తెలిపారు. మండలంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డి సి ఓ మల్లికార్జున బాబు, ఎమ్మార్వో శివప్రసాద్, సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షున్ని సన్మానించిన గౌడ సంఘ ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇటీవల నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు ఎం. జగన్ మోహన్ గౌడ్ ను జిల్లా గౌడ సంఘ ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా భవిష్యత్తులో అనేక పదవులు చేపట్టాలని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. సన్మానించిన వారిలో గోవర్ధన్ గౌడ్, గంగాధర్ గౌడ్, రత్నాకర్ గౌడ్, కిషన్ గౌడ్, కిరణ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయినాథ్ గౌడ్, రాజేందర్ గౌడ్, వెంకట్ గౌడ్, గీతా కార్మిక నాయకులు నాగరాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి వసంతరావు కు సైతం శుభాకాంక్షలు తెలిపారు.


# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే ఏఐటియుసి లక్ష్యం: దుబాస్ రాములు వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ముదిరాజ్ సంఘం భవనంలో (పాత బాన్సువాడ) భవన నిర్మాణ కార్మికులతో విస్తృతస్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు పోరాటం చేసేది కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఆరాట పడేది ఏఐటీయూసీ అని ఆయన తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు సంఘటితంగా ఐక్యమత్యంతో ముందుకు సాగాలనిఆయన పేర్కొన్నారు. బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు ప్రసూతి సహాయం, వివాహ కానుక, సహజ మరణం కు ఆర్థిక సహాయం అందుతుందని కార్మికుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నంగారి సురేష్, వల్లెపు గంగాధర్, మథిన్, రాము, సాయిబాబా, భాగ్య, తదితరులు, పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి దంపతులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ప్రముఖ వ్యాపారవేత్త మొహ రిల్ శ్రీనివాస్ రావు హైదరాబాద్లోని కూకట్పల్లిలో నూతన గృహప్రవేశ కార్యక్రమానికి గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత కానూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాప్ సింగ్, మైలారం భాస్కర్ రెడ్డి, అంజాత్, వీరభద్రరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు, పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సివిల్ సప్లై డిటీ పి. శ్రీనివాస్ అన్నారు. గురువారం సదాశివనగర్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని అన్నారు. దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పి. కవిత, సెక్రటరీ సిహెచ్. విగ్నేష్ గౌడ్, సిబ్బంది కే. బాలరాజు, జి మహేష్, బి లక్ష్మణ్ రైతులు పాల్గొన్నారు.

# వృక్ష శాస్త్ర అధ్యాపకురాలుకి పి.హెచ్.డి. పట్టా


టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలం మర్కల్ మహిళా డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు ఎం. కీర్తికి పి హెచ్ డి పట్టా ప్రధానం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్సు కళాశాల బోటని విభాగంలో ప్రొఫెసర్ .ఎ. సబితా రాణి పర్యవేక్షణలో 'ఇన్విట్రో కల్చర్ అండ్ పైటో కెమికల్ ప్రొఫైలింగ్ ఆఫ్ ఓపర్క్యులిన టార్పెతం (ఎల్) సిల్వ మాన్సో అనే అంశంపై మైలారం కీర్తి తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించడంతో ఓయూ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ మేరకు ఓయూ పరీక్షల విభాగం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. డా. కీర్తి ప్రస్తుతం కామారెడ్డి లో గల తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళశాలలో బోటని లెక్చరర్ గా పనిచేస్తున్నారు. విజయవంతంగా పరిశోధన పూర్తి చేసుకొని పి. హెచ్. డి. పట్టా సాధించినందుకు గాను ఆమెను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. రాధిక, వైస్ ప్రిన్సిపల్ వి. రేణుక, అకాడమిక్ కో ఆర్డినేటర్ కే. వనజ తో పాటు కళాశాల అధ్యాపక బృందం అభినందిచారు.

# పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన పోచారం భాస్కర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గంలోని పలు వివాహాది , శుభకార్యాలకు హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ డీసీసీబీ చైర్మన్, బారాస పార్టీ రాష్ట్ర నాయకులు, బాన్సువాడ నియోజకవర్గ బారాస పార్టీప ఇంచార్జి పోచారం భాస్కర్ రెడ్డి. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎస్ ఎం బి ఫంక్షన్ హాల్ లో వాజీద్ నగర్ గ్రామం పోశెట్టి కుమారుడు అంజయ్య వివాహానికి హాజరై నూతన వధూవరులు అంజయ్య - బాలనందిని లకు శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ పట్టణ కేంద్రములో గల సరస్వతిమాత ఫంక్షన్ హాల్ లో లింగాల అశోక్ రెడ్డి - రత్నమాల కుమారుడు సృజన్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులు సృజన్ రెడ్డి - ప్రవళిక రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు.బాన్సువాడ పట్టణ కేంద్రములో ప్రముఖ వ్యాపార వేత్త బెజ్గాం వెంకన్న నూతన గృహప్రవేశ మహోత్సవానికి హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ శుభకార్యాలలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిదులు భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.



# అధికార ప్రతినిధి పదవిని నిలిపివేసిన జిల్లా పార్టీ అధ్యక్షుడు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా బుధవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలక్రిష్ణను జిల్లా అధ్యక్షుడు ప్రకటించడంతో బాన్సువాడకు చెందిన కొంత మంది సీనియర్లు పార్టీని విడుదమని చెప్పినట్లు విశ్వాసనీయ సమాచారం. గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు జిల్లా అధికార ప్రతినిధి పదవి నియామకాన్ని నిలిపి వేస్తున్నట్లు, పార్లమెంట్ ఎన్నికల తర్వాత పదవులు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక



# గ్రామస్తుల ఆశీస్సులు ఆ శ్రీరాముడి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలి

**నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా**

**కనుల పండుగగా శ్రీ సీతారామాంజనేయ విగ్రహ ప్రతిష్టాపన**

**పాల్గొన్న నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

శ్రీరాముడి దీవెనలు, గ్రామస్తుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా కోరారు. నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ గ్రామంలో నిర్మించిన రామాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ హాజరయ్యారు. మాజీ



ఎమ్మెల్యే గణేష్ బిగాల తండ్రి కృష్ణమూర్తి ఆశయం మేరకు రామాలయం గుడి, ప్రభుత్వ పాఠశాల నిర్మాణాన్ని చేపట్టారు. గ్రామస్తుల సహకారంతో, గ్రామపెద్దల సహకారంతో రామాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం హంపి పీఠాధిపతి శ్రీ సీతా రామాంజనేయ స్వామి నేతృత్వంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మూడు రోజులపాటు కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ.. అంగరంగ వైభవంగా హంపి పీఠాధిపతి చేతులమీదుగా విగ్రహ ప్రతిష్టాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. కొన్ని సంవత్సరాలుగా గుడి నిర్మాణం జరుగుతూనే ఉందని, మా తండ్రి కృష్ణమూర్తి కోరిక మేరకు గ్రామంలో పాఠశాల, వెంకటేశ్వర స్వామి దేవాలయం, రామాలయ దేవాలయాన్ని నిర్మించుకుంటున్నామన్నారు. సోదరుడు మహేష్ బిగాల, గ్రామ పెద్దలు, దాతలు ముందుకు రావడం వల్ల ఆలయం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఆలయానికి వ్యక్తిగతంగా రూ.40 నుంచి 45 లక్షల వరకు వెచ్చించినట్లు తెలిపారు. గ్రామస్తుల దీవెనలు, ఆ శ్రీరామచంద్రుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మా కుటుంబం పై ఉండాలని కోరుకుంటున్నా అన్నారు. మూడు రోజులపాటు మాక్లూర్ గ్రామంలో కన్నుల పండుగగా శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా యజ్ఞలు, హెూమాలు, అభిషేకాలు అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. వీటన్నిటికీ సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ 12వ వార్డులో నివసించే అశోక్-సవితాభాయి నిరుపేద దంపతుల కూతురు వివాహానికి గురువారం బోధన్ పట్టణ బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏశాల సురేందర్ చేతుల మీదుగా పెళ్లి విందుకు సరిపడా బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా అమ్మాయి తల్లిదండ్రులు అశోక్, సవితభాయి ఏశాల సురేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ధోని దంచికొట్టేనా?

## నేడు సూపర్‌కింగ్స్‌తో సన్‌రైజర్స్ ఢీ



హైదరాబాద్ : అందరూ అనుకుంటున్నట్టు ఎం.ఎస్ ధోని కెరీర్ చివరి ఐపీఎల్ సీజన్‌లో ఫ్యాన్స్ టూర్‌లో ఉన్నాడు!. ధోని అడుగుపెట్టిన ప్రతిచోట అభిమానులు నీరాజనం పలుకుతున్నారు. చెపాక్ స్టేడియం వీడి తొలుత తెలుగు రాష్ట్రాల్లోనే అడుగుపెట్టిన మహేంద్రుడు నేడు ఉప్పల్ స్టేడియంలో మెరువనున్నాడు. ఐపీఎల్ 17 సీజన్ గ్రూప్ దశ మ్యాచ్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో చెన్నై సూపర్‌కింగ్స్ తలపడనుంది. బలమైన బ్యాటింగ్, బౌలింగ్ లైనప్‌తో సూపర్‌కింగ్స్ నేడు సన్‌రైజర్స్‌తో సమరానికి సిద్ధమవుతోంది. బ్యాటింగ్ లైనప్ అదిరేలా కుదిరినా.. బౌలింగ్ బలహీనత సన్‌రైజర్స్ శిబిరంలో కలవరం రేపుతోంది. నేడు రాత్రి 7.30 గంటలకు సూపర్‌కింగ్స్, సన్‌రైజర్స్ సమరం ఆరంభం. చెన్నై సూపర్‌కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడిన గత ఐదు మ్యాచుల్లో నాలుగింట చెన్నై విజయం సాధించింది. చివరగా 2022లో చెన్నైపై హైదరాబాద్ గెలుపొందింది. నేడు ఉప్పల్‌లో ఆ రికార్డును సన్‌రైజర్స్ మెరుగుపరుస్తుందేమో చూడాలి.

### ఆ ఇద్దరు రాణిస్తే

సన్‌రైజర్స్ హైదరాబాద్ సంప్రదాయంగా భీకర బౌలింగ్ విభాగం కలిగిన జట్టు. ఉప్పల్ స్టేడియం సైతం ఐపీఎల్‌లోనే అత్యల్ప స్కోర్లకు వేదిక. కానీ ఈ సీజన్‌లో ఈ రెండూ మారాయి. సన్‌రైజర్స్ బ్యాటింగ్ మెరుగవగా.. ఇదే సమయంలో బౌలింగ్ లైనప్ బలహీనపడింది. బౌలింగ్ విభాగం ప్రధానంగా కెప్టెన్ పాట్ కమిన్స్‌పై ఆధారపడింది. సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ ఆశించిన ప్రభావం చూపటం లేదు. ఈ సీజన్లో భువనేశ్వర్ ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు. 10.92 ఎకానమీతో పరుగులు ఇస్తున్న భువనేశ్వర్ తీవ్రంగా నిరాశపరిచాడు. ఉమ్రాన్ మాలిక్ వేగంపై పెట్టిన దృష్టి.. వైవిధ్యంపై నిలుపటం లేదు. ఫలితంగా పేస్‌ను వాడుకుంటున్న బ్యాటర్లు అలవోకగా బౌండరీలు బాదుతున్నారు. జైదేవ్ ఉనద్కత్ నిలకడ లేకపోయినా ఫర్వాలేదు అనిపిస్తున్నాడు. మయాంక్ మార్కండే, షాబాజ్ అహ్మద్‌లు స్పిన్ బాధ్యతలు చూసుకుంటున్నారు. కానీ మిడిల్ ఓవర్లలో ఆశించిన ప్రభావం చూపించటం లేదు. బ్యాటింగ్ లైనప్‌లో మయాంక్ అగర్వాల్ భారంగా మారాడు. మూడు మ్యాచుల్లో కేవలం 59 పరుగులే చేశాడు. యువ బ్యాటర్ అభిషేక్ శర్మ విధ్వంసక ఇన్నింగ్స్‌తో చెలరేగుతుండగా.. మయాంక్ అగర్వాల్ కనీసం వన్డే స్థాయి ఆట తీరు కనబరచటం లేదు. ట్రావిశ్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఎడెన్ మార్‌క్రామ్ మరోసారి సన్‌రైజర్స్‌కు కీలకం కానున్నారు. బ్యాట్‌తో మయాంక్ అగర్వాల్, బంతితో భువనేశ్వర్ కుమార్ రాణిస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఎదురుండదు.

### చెన్నైలో నయా జోశ్

తొలి రెండు మ్యాచుల్లో విజయాలు సాధించిన సూపర్‌కింగ్స్.. విశాఖలో ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఓడినా గెలిచినంత సంతోషంగా కనిపించింది. ఈ సీజన్‌లో తొలిసారి బ్యాటింగ్‌కు వచ్చిన ఎం.ఎస్ ధోని మునుపటి జులపాల మహిని గుర్తు చేశాడు. ధనాధన్ ఇన్నింగ్స్‌తో అభిమానులను అలరించాడు. ధోని దంచికొట్టిన ఉత్సాహంలో సూపర్‌కింగ్స్ నేడు రెట్టించిన ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతుంది. లోతైన బ్యాటింగ్ లైనప్ సూపర్‌కింగ్స్ ప్రధాన బలం. రచిన్ రవీంద్ర, అజింక్య రహానె, డార్లీ మిచెల్, శివం దూబె, రవీంద్ర జడేజా మంచి ఫామ్‌లో ఉన్నారు. యువ సంచలనం సమీర్ రిజ్వీ తనదైన ఇన్నింగ్స్ ఆడేందుకు ఎదురుచూస్తున్నాడు. బౌలింగ్ విభాగంలో ముస్తాఫిజుర్ రెహమాన్ నేడు ఆడేది అనుమానంగా ఉంది. ముస్తాఫిజుర్ రెహమాన్ లేకపోయినా చెన్నై బౌలింగ్ విభాగానికి వచ్చిన లోటేమీ లేదు. మతీశ పతిరణ, దీపక్ చాహర్, తుషార్ దేశ్‌పాండే అంచనాలను అందుకుంటున్నారు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ నాయకుడిగా, ఆటగాడిగా మెప్పిస్తున్నాడు. ఓటమి తర్వాత ఆడుతున్న మ్యాచ్‌లో జట్టును రుతురాజ్ ఏ విధంగా నడిపిస్తాడో చూడాలి.

### పరుగుల పిచ్

ఉప్పల్ పిచ్ సంప్రదాయంగా బౌలర్లకు అనుకూలం. భారీ స్కోర్లు నమోదు కావటం అత్యంత అరుదు. కానీ ఈ సీజన్లో సన్‌రైజర్స్ యాజమాన్యం బ్యాటింగ్ పిచ్‌ల వైపు మొగ్గుచూపింది. నేడు సూపర్‌కింగ్స్‌తో మ్యాచ్‌కు సైతం పరుగుల పిచ్‌నే సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. ఇరు జట్లు భీకర బ్యాటింగ్ లైనప్ కలిగి ఉండటంతో ఉప్పల్‌లో నేడు మరోసారి పరుగుల వరద పారనుంది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం కనిపిస్తుంది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

రైతుల ధాన్యాన్ని తేమశాతం ఆధారంగా సీరియల్ ప్రకారం కాంటాలు వేయాలని ఏఓ ఆర్ శశిధర్ రెడ్డి,ఏపీఎం మల్లేశం అన్నారు.గురువారం మండల పరిధిలోని బొల్లంపల్లి, కొమ్మాల, కోడూరు, లోయపల్లి, సూర్య నాయక్ తండ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతుల పేర్లను క్రమ పద్ధతిలో నమోదు చేసుకోవాలన్నారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చి కనీస మద్దతు ధరను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శోభారాణి,సీసీలు పద్మ, నగేష్,కే మంజుల,దుర్గమ్మ, చంద్రశేఖర్, మహేష్, రవీందర్, సరస్వతి,యాదమ్మ,సరోజన,శ్రీను, రమణమ్మ,సరళ,శ్రీనివాసు,బాబు, వెంకన్న, సైదులు, వివిధ గ్రామాల రైతులు,గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేతన్నలపై ఎందుకీ కక్ష?



(మొదటి పేజీ తరువాయి)..

కార్మికులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ పెద్దలు కమీషన్లకు కక్కుర్తిపడి తమిళనాడు, సూరత్‌కు ఆర్డర్లు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది'అని కేటీఆర్ లేఖలో ఆరోపించారు.

# స్వయంభూలో పవర్‌ఫుల్ రోల్



హీరో నిఖిల్ నటిస్తున్న తాజా చిత్రం 'స్వయంభూ'. లెజెండరీ యోధుడిగా నటిస్తున్న నిఖిల్ తన పాత్ర కోసం ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీలో ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా నిఖిల్ నటిస్తున్న 20వ చిత్రం కావడం విశేషం. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సంయుక్త ఒక కథానాయికగా నటిస్తోంది. ఆమె తన పాత్ర కోసం శిక్షణ కూడా తీసుకుంది. మేకర్స్ గురువారం మరొక అప్‌డేట్ ఇచ్చారు. చేతికి గాయమైన నభా నటేష్ మళ్లీ వర్క్‌లో చేరారు. ఈ మాస్టర్‌పీస్‌లో ఒక మహిళా ప్రధాన పాత్రను పోషించడానికి ఆమె ఈ టీమ్‌లోకి వచ్చారు. మేకర్స్ ఆమె లుక్‌ని రివీల్ చేశారు. నభా గాయం నుంచి కోలుకుని టీంలో చేరినట్లు వీడియోలో ప్రజెంట్ చేశారు. ఈ పాత్ర కోసం ఆమె ట్రాన్స్‌ఫర్మేషన్ అద్భుతంగా ఉంది. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో, చీరలో నగలతో ఆమె యువరాణిలా కనిపిస్తోంది. నిఖిల్ కూడా వీడియోలో ఆమె లుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు. ఈ చిత్రంలో నభా నటేష్ కీలకమైన, శక్తివంతమైన పాత్రను పోషిస్తోంది. అది పోస్టర్‌లో ఆమె గెటప్, లుక్‌లలో స్పష్టంగా కనిపిస్తుంది. ఆమె పాత్రకు పర్ఫెక్ట్ ఛాయిస్. కేజీఎఫ్, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటోంది. నిఖిల్, సంయుక్త, నభా నటేష్ నాయకానాయికలుగా నటిస్తున్న ఈచిత్రానికి రచన, దర్శకత్వం: భరత్ కృష్ణమాచారి, నిర్మాతలు: భువన్, శ్రీకర్, సమర్పణ: ఠాగూర్ మధు, సంగీతం: రవి బస్రూర్, డైలాగ్స్: వాసుదేవ్ మునెప్పగారి, ప్రొడక్షన్ డిజైనర్: ఎం ప్రభాహరన్, సహ నిర్మాతలు: విజరు కామిశెట్టి, జిటి ఆనంద్.

# కోట్లు కొల్లగొడుతున్న టిల్లు స్క్వేర్

హైదరాబాద్: డిజె టిల్లు అనే సినిమా చిన్నగా వచ్చి సక్సెస్ సాధించింది. డిజె టిల్లు మూవీ యూత్‌కు ఆకట్టుకోవడంతో ఘనం విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో సిద్దు జోన్నలగడ్డ నటించారు. టిజి టిల్లుకు సీక్వెల్‌గా 'టిల్లు స్క్వేర్' సినిమాను విడుదల చేశారు. బాక్సాఫీసు వద్ద ఈ సినిమా వసూళ్లతో కోట్లు రాబడుతోంది. ఈ చిత్రంలో జొన్నలగడ్డ సిద్దుకు జంటగా అనుపమ పరమేశ్వరన్ నటించారు. ఫార్చ్యూన్ ఫోర్ సినిమా, సితారా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మించగా శ్రీ చరణ్, రామ్ మిరియాల, థమన్ సంగీతం అందించారు. నేహా శెట్టి, ప్రిన్స్, మురళీధర్ ప్రత్యేక పాత్రల్లో నటించి మెప్పించారు. అ సినిమాపై పాజిటివ్ టాక్ రావడంతో కలెక్షన్లు రూపంలో కొల్లగొడుతోంది. ఈ సినిమా విడుదలైన ఐదు రోజులు అవుతోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఐదు రోజులలలో రూ.2.8 కోట్లు షేర్ వసూలు చేయగా వరల్డ్ వైడ్‌గా రూ. 3.5 కోట్లు కొల్లగొట్టింది. వరల్డ్ వైడ్‌గా ఈ చిత్రానికి రూ.85 కోట్ల గ్రాస్ వచ్చినట్టు సమాచారం. ఇంకా కలెక్షన్లు పెరిగే అవకాశం ఉంది.




# కేసీఆర్‌ను వదిలిపెట్టం

(మొదటి పేజీ తరువాయి)..



ఈ ట్యాపింగ్‌లో కేసీఆర్ కుటుంబ ప్రత్యక్ష పాలన తేలాల్సి ఉందన్నారు. ఫోన్ ట్యాపింగ్ వివరాలన్నీ కేంద్ర హౌమ్ సెక్రెటరీకి ఎందుకు పంపించలేదని ప్రశ్నించారు. ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని గవర్నర్‌ను కోరుతామన్నారు. ఈ కేసును సుమోటోగా ఎన్నికల కమిషన్ తీసుకొని, కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. రైతు బంధు కింద రూ.15 వేలు, కౌలు రైతులకు రైతుబంధు వర్తింపు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, పంటకు రూ.509 బోనస్ ఏమయ్యాయని నిలదీశారు. డిసెంబర్ తొమ్మిదో తేదీనే చేస్తామన్న రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు ఎక్కడ కనిపించినా తెలంగాణ రైతులు ప్రశ్నించాలనీ, రుణమాఫీ ఏమైందని నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతులకు మద్దతుగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా సత్యాగ్రహ దీక్షలు చేపట్టబోతున్నామని చెప్పారు. కృష్ణా జలాల అంశంలో రెండు ప్రభుత్వాలకూ చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కేఆర్ఎంబీ సమావేశానికి అధికారులు వెళ్లకపోవడం దురదృష్టకరమన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఫామ్ హౌస్ ఫైల్స్‌పేరుతో కేసీఆర్ నాటకం ఆడారని విమర్శించారు. ఫామ్ హౌస్ ఫైల్స్ పేరుతో కేసీఆర్ అక్రమంగా వీడియో, ఆడియోలు తీశారు.. ఇంతకన్నా సాక్ష్యాలు ఎన్నికల సంఘానికి ఏం కావాలని ప్రశ్నించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066